క్లుప్తంగా

ముగిసిన శ్రీదేవి వసంత నవరాత్రి ఉత్సవాలు



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి ఆలయంలో తొమ్మిది రోజులపాటు వైభవంగా నిర్వహించిన శ్రీదేవి వసంత నవరాత్రి ఉత్సవాలు గురువారం ముగిశాయి. మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువైవెఉన్న శ్రీకనకదుర్గ(పెద్దమ్మతల్లి)ఆలయంలో ఈనెల 22 – 30వ తేదీ వరకు శ్రీదేవి వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. చివరి రోజున అమ్మవారికి లక్ష కుసుమార్చాన, పూర్ణాహుతి, బలిహరణ, ఉద్వాసన పూజలను అర్చకులు, రుత్వికులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహిపతి రామలింగం, ఈఓ ఎన్.రజనీకుమారి పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి



సంతకాల సేకరిస్తున్న నాయకులు

కొత్తగూడెంఅర్బన్: దేశ జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో బీసీ కులగణన చేపట్టాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కామేష్ మాట్లాడుతూ.. బీసీ కులగణన చేపట్టకుండా బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బీసీలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ బీసీల వ్యతిరేకి అని నిరూపించుకుంటోదని విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో బీసీ కులగణన చేపడుతామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు అవుతున్నా ఎందుకు హామీని అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, శారద, నిహారిక, శాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి, రవాణాలో జేకే - 5 ముందంజ



మాట్లాడుతున్న జీఎం షాలేమురాజు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణాలో తన ప్రత్యేకతను చాటుకుందని, ఈ సందర్భంగా ఉద్యోగులను అభినందిస్తున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేము రాజు తెలిపారు. గురువారం ఆఫీసర్స్ క్లబ్‌లో సింగరేణి అధికారులు, విలేకరులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కాలరీ మేనేజర్ పూర్ణచందర్‌రావు, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఏజీఎం గిరిధర్‌రావు, అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాసులు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఇల్లెందు, టేకులపల్లి ప్రెస్‌క్లబ్ బాధ్యులు శ్రావణ్‌రెడ్డి, కొత్త వెంకటేశ్వర్లు, డీ.శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చేపల వేట

సుజాతనగర్: జిల్లాలో ప్రధాన చెరువైన సింగభూపాలెం చెరువులో శుక్రవారం నుంచి చేపలు పట్టనున్నారు. చేపలు పట్టేందుకు వలలు, ఇతర సామగ్రిని మత్స్యకారులు సిద్ధం చేసుకున్నారు. రవ్వ, బొచ్చ బంగారు తీగ తదితర 7.20 లక్షల చేపపిల్లలను ఈ ఏడాది ప్రభుత్వం చెరువులో వదిలింది. ఒక కిలో చేపలను రూ.120 నుంచి 130 మధ్య విక్రయించనున్నట్లు మత్స్యకారులు గురువారం తెలిపారు.

కోతుల దాడితో మహిళకు గాయాలు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి నర్స్ క్వార్టర్స్‌లో గురువారం కవితపై కోతుల గుంపు దాడి చేశాయి. గంగబిషన్ బస్తీ సమీపంలోని క్వార్టర్‌లో ఉన్న మొక్కలను శుభ్రం చేస్తున్న క్రమంలో కోతులు ఆమెపై దాడి చేసి గాయపరిచాయి. గమనించిన స్థానికులు కోతులను బెదరగొట్టి ఆమెను ఆస్పత్రికి తరలించారు. కాగా కొత్తగూడెం పట్టణంలో కోతుల బెడద ఎక్కువ ఉందని, పలువురు గాయపడుతున్నా మున్సిపాలిటీ, అటు సింగరేణి అధికారులు పట్టించుకోవటం లేదని పట్టణ ప్రజలు, కార్మిక కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు. కోతుల బారీ నుంచి పట్టణ ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

కమనీయం.. రమణీయం
శ్రీసీతారాముల కల్యాణం

శ్రీరామ నవమి సందర్భంగా గురువారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజవర్గాల్లోని పట్టణం, పల్లెల్లో శ్రీసీతారాముల కల్యాణం కనుల పండువగా జరిగింది. అర్చకులు మేళతాళాల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణ తంతు నిర్వహించారు. ఆలయాల ఎదుట టెంట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు ఆలయాలకు చేరుకోవటంతో కల్యాణ ప్రాంగణాలు కళకళలాడాయి. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆయా గ్రామాల వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రాల్లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: నంబర్ 2 బస్తీలో..



గవర్నమెంట్ కాలేజీ వద్ద సీతారాముల కల్యాణం



పాల్వంచ: కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు



సింగరేణి(కొత్తగూడెం): విజయ విఘ్నేశ్వర ఆలయంలో..



టేకులపల్లి: కోయగూడెంలో కల్యాణ వేడుకలో జెడ్పీ చైర్మన్ కనకయ్య, లక్ష్మి దంపతులు



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో..



కొత్తగూడెంఅర్బన్: భజన మందిరంలో...



పాల్వంచ: బొల్లేరుగూడెంలో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



పాల్వంచ: లవకుశలుగా చిన్నారుల ప్రదర్శన



పాల్వంచరూరల్: తోగ్గూడెం గ్రామంలో..



బసవతారక కాలనీలో...



చుంచుపల్లి: గౌతంపూర్‌లో... పాల్గొన్న ఎదవల్లి కృష్ణ,



బర్మా క్యాంపులో అన్నదానం



జూలూరుపాడు: శ్రీసీతారాముల కల్యాణం



పదమటనర్సాపురంలో..,



కాకర్లలో మండపానికి సీతారాముల ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న భక్తులు



కొత్తగూడెంఅర్బన్: కోదండరామస్వామి ఆలయంలో..



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



ఇల్లెందురూరల్: ఆంజనేయపురంలో..



టేకులపల్లి: మొక్కంపాడుతండాలో..



రామాలయంలో అన్నప్రసాద వితరణ



కొత్తగూడెంఅర్బన్: బూడిదగడ్డలో...



పాతకొత్తగూడెం ఆలయంలో అన్నదానం



ఇల్లెందు: నెంబర్ 2 బస్తీలో అన్నదానం



సుజాతనగర్: మండల కేంద్రంలో..



ఇల్లెందు: శోభాయాత్రలో పల్లకీ మోస్తున్న కౌన్సిలర్ పద్మావతి, భక్తులు



టేకులపల్లి: గంగారంలో



ఇల్లెందు: మార్గదర్శి స్కూల్ లైన్‌లో..



ఇల్లెందురూరల్: కల్యాణ వేడుకను తిలకిస్తున్న భక్తులు



జూలూరుపాడు: పడమటనర్సాపురంలో శ్రీసీతారామల కల్యాణానికి హాజరైన భక్తులు

సంప్రదాయాలను కాపాడుకోవాలి



కల్యాణ వేడుకలో పాల్గొన్న కూనంనేని సాంబశివరావు, సాబీర్‌పాషా

సింగరేణి(కొత్తగూడెం): కులమతాలకు అతీతంగా పండుగలన్నీ కలిసి కట్టుగా జరుపుకోవాలని, మత సామరస్యాన్ని చాటటంతోపాటు భారతీయ సంస్కృతిని సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలాల పరిధిలోని ఎంజీ రోడ్డు, పెద్దబజార్, బాబూ క్యాంప్, విద్యానగర్, గౌతంపూర్, రుద్రంపూర్, రాంనగర్, శ్రీరామాంజనేయ కాలనీ, బూడిద గడ్డ, రామవరం, నాగయ్యగడ్డ, గాంధీ కాలని తదితర బస్తీలు, గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ సోదరభావంతో కలిసి మెలసి వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. అనాది వస్తున్న ఆచారాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని బావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా, ఉత్సవ కమిటి నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

స్టేషన్ బస్తీలో సర్వే పూర్తి



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

ఇల్లెందు: ఎన్నో ఏళ్లుగా పట్టణంలోని స్టేషన్ బస్తీ పూర్తిగా సింగరేణి భూమిలో ఉంది. ఇక్కడి ప్రజలకు ఈ భూమి మీద ఎలాంటి హక్కులు లేవు. పట్టణంలో మెజార్టీ వార్డులు కూడా సింగరేణి లీజు భూముల్లో ఉన్నప్పటికీ ఒక్క స్టేషన్ బస్తీ మినహా అన్ని వార్డుల భూమిని రెవెన్యూకు, మున్సిపాల్టీకి అప్పగించారు. తాజాగా స్టేషన్ బస్తీలోని భూమి కూడా సింగరేణి నుంచి రెవెన్యూ శాఖకు అప్పగించే ప్రయత్నం జరుగుతోంది. ఈ క్రమంలో సింగరేణి అధికారులు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించారు. సర్వే నంబర్ – 537లో వందల ఏళ్లుగా స్టేషన్ బస్తీ నిర్మాణంలో ఉంది. జీఓ 76 ద్వారా సుమారు 300 గృహాలకు పట్టాలు లభించే అవకాశం ఉంటుంది. అలాంటి స్టేషన్ బస్తీ సర్వే పూర్తి కావటం పట్ల స్థానిక కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి, కొండపల్లి సరిత హర్షం వ్యక్తం చేశారు. సర్వే పూర్తి చేసినందున ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ డీవీ, తహసీల్దార్ కృష్ణవేణి, సింగరేణి ఏరియా జీఎం షాలేమురాజు, అధికారులు వినయ్, మంగీలాల్‌లకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలు స్నేహానికి ప్రతీక

ఇల్లెందు: క్రీడలు స్నేహభావం పెంపొందిస్తాయని, ఐక్యత, ప్రతిభ, పోటీతత్వాన్ని కలిగిస్తాయని ప్రశాంత వాతావరణంలో క్రీడలు జరగాలని కాంగ్రెస్ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని జేకే సింగరేణి గ్రౌండ్‌లో జరిగిన ఇల్లెందు ప్రీమియర్ లీగ్ -2 క్రికెట్ పోటీలలో విజేత జట్టుకు ఆల్‌రౌండర్, మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఐజాక్, నిర్మల, జాన్‌సింగ్, రాజా, జయసింహ, కాయం రమేష్ పాల్గొన్నారు.

పరీక్షల భయంతో బాలిక ఆత్మహత్య

టేకులపల్లి: పదో తరగతి పరీక్షల్లో పాస్ కానేమోననే భయంతో బాలిక పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. రామచంద్రునిపేటకు చెందిన పడిగ బుచ్చయ్య మొదటి భార్య నాలుగేళ్ల క్రితం చనిపోగా, అప్పటికే కుమార్తెను కలిగి భర్తను కోల్పోయిన కల్యాణిని వివాహం చేసుకున్నాడు. కల్యాణి కుమార్తె సుష్మిత(17) గత ఏడాది పదో తరగతి పరీక్షలు రాయగా ఫెయిల్ అయింది. దీంతో ఈసారి ఫీజు కట్టగా పరీక్షలు రాయాల్సి ఉంది. అయితే, ఈసారైనా పాస్ అవుతానో, లేదోనని బెంగతో ఈనెల 21న పురుగుల మందు తాగగా కొత్తగూడెం తీసుకెళ్లి చికిత్స చేయించాక ఇంటికి తీసుకొచ్చారు. మళ్లీ 28న అస్వస్థతకు గురికావడంతో కొత్తగూడెం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది.

సమాజహితం.. సేవాతత్వం



ఇల్లెందు: మజ్జిగ, వాటర్ బాటిళ్లు అందిస్తున్న మాతృశ్రీ సంస్థ సభ్యులు



పాల్వంచరూరల్: పులిహోర పంపిణీ చేస్తున్న చైర్మన్ మహిపతి రామలింగం

ఇల్లెందు: మాతృశ్రీ సేవా సమితి సభ్యులు శ్రీరామ నవమి సందర్భంగా గురువారం కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో ఖమ్మం- ఇల్లెందు – మహబూబాబాద్ - గుండాల నుంచి భద్రాచలానికి నవమికి వెళ్లే భక్తులకు మజ్జిగ, కూల్ వాటర్ బాటిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. 25 మందితో ఏర్పడిన మాతృశ్రీ సేవా సంస్థ ప్రతినిధులు వేసవిలో భక్తులకు ఉపశమనం కలిగించాలని ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు అధ్యక్షుడు గౌరిశెట్టి పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సుబ్బారావు, కోషాధికారి కండే రమేష్ తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని, పట్టణ ప్రజలు తమకు సహకారం అందించాలని కోరారు.

పాల్వంచరూరల్: మండల పరిధిలోని పెద్దమ్మగుడి ఆలయం వద్ద గురువారం భద్రాచలంలోని శ్రీసీతారాముల కల్యాణానికి వచ్చిపోయే భక్తులకు పులిహోర, బెల్లం పానకాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మహిపతి రామలింగం, డైరెక్టర్లు పంపిణీ చేశారు.



మాతృశ్రీ సేవా సమితి సభ్యులు